క్లుప్తంగా

నాయకులను కలిసిన మంత్రి వేణు



కడియంలో గిరజాల దంపతులను కలిసిన మంత్రి వేణు

కడియం: రాజమహేంద్రవరం రూరల్ కో ఆర్డినేటర్‌గా బాధ్యతలు చేపట్టిన మంత్రి చెల్లుబోయిన వేణు ఆదివారం కడియం మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన కడియంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల వీర్రాజు, ఆర్యాపురం బ్యాంకు చైర్‌పర్సన్ రామకృష్ణతులసి దంపతులను వారి ఇంటి వద్ద కలిశారు. జేగురుపాడులో మండల పార్టీ అధ్యక్షుడు, సర్పంచ్ యాదల సతీష్‌చంద్ర స్టాలిన్‌ను కలిసి బొకేలు అందజేశారు.

మర్యాద పూర్వకంగా....



అలీని కలసిన ఆరిఫ్

సీటీఆర్ఐ: రాష్ట్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు, సినీ నటుడు అలీని తూర్పుగోదావరి జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మొహమ్మద్ ఆరిఫ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం సామాజిక సాధికార బస్సుయాత్రలో పాల్గొనేందుకు నగరానికి వచ్చిన ఆయనను స్థానిక మంజీరా హోటల్లో కలిసి సంప్రదాయ పద్ధతిలో దుశ్శాలువాతో సత్కరించారు. అలీ మాట్లాడుతూ మైనారిటీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చిన ప్రభుత్వం ఇదేనని, భవిష్యత్తులో మైనార్టీలు మరింత బలపడాలంటే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడం ముస్లింలందరి అవసరమని గుర్తు చేశారు.

సంప్రదాయాన్ని పరిరక్షించుకోవాలి



ముగ్గుల పోటీలను తిలకిస్తున్న సుబ్బారావు తదితరులు

రాజమహేంద్రవరం సిటీ: సంప్రదాయాలను మనమంతా పరిరక్షించుకోవాలని రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి అధ్యక్షుడు, జ్ఞాన సరస్వతీ పీఠం అధ్యక్షుడు తోట సుబ్బారావు విజ్ఞప్తి చేశారు. ఆదివారం సరస్వతీఘాట్‌లో మహిళలకు సంక్రాంతి ముగ్గుల సందడి నిర్వహించారు. ఆయన మాట్లాడతూ సనాతన సంప్రదాయాలను కాపాడుకుంటూ మనమంతా కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ఈ ప్రయత్నాన్ని అందరూ చేయాలన్నారు. సంగీత విద్వాంసురాలు ముట్నూరి పార్వతి, కొయ్యన కుమారి, పత్తి సక్కుకుమారిలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. కె. లావణ్య ప్రథమ బహుమతిని, బి.శ్రావణి ద్వితీయ బహుమతిని, జి. దేవి తృతీయ బహుమతి పొందారు. నిర్వాహకులు సుబ్బారావు బహుమతులు అందజేశారు. ఆంధ్రకేసరి యువజన సమితి కార్యదర్శి మాదిరాజు శ్రీనివాసు, సత్యనారాయణమూర్తి నాయుడు పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఉద్యోగులకు రాష్ట్ర స్థాయి పదవులు



సీహెచ్ శ్రీనివాసరావు

రాజమహేంద్రవరం సిటీ: ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ రెవెన్యూ అధికారి సీహెచ్ శ్రీనివాసరావు ఎంపికయ్యారు. ఆదివారం విశాఖపట్నం గురజాడ కళా క్షేత్రంలో రాష్ట్రంలోని 17 నగరపాలక సంస్థల ఎంప్లాయిస్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. అక్కడ జరిగిన ఎన్నికల్లో శ్రీనివాసరావుతో పాటు జాయింట్ సెక్రటరీలుగా జి. ప్రదీప్ కుమార్ (సీనియర్ అసిస్టెంట్), బుద్దా శ్రీనివాస రావు((డ్రైవర్)ఎన్నికయ్యారు.

సినిమాలు

శ్యామల	: డెవిల్
సూర్యమినీ	: ఆక్వామేన్
సూర్యప్యాలెస్	: యానిమల్
స్వామి	: హాయ్‌నాన్న
శివజ్యోతి	: మాయాబజార్
అనుశ్రీ	: డెవిల్
రాజా	: సలార్
అశోక	: సలార్
ఊర్వశి	: డెవిల్
రంభ	: బబుల్‌గమ్
మేనక	: ఆక్వామేన్
అప్సర	: కపాలదీవి
నామవరం	
వివిఎస్.మహల్	: సలార్, డెవిల్
దవళేశ్వరం	
మురళీకృష్ణ	: డెవిల్
కడియం	
వెంకటసూర్య	: సలార్, డెవిల్

జనానికి రూ.లక్షల కోట్ల సంక్షేమం

- మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ
- కడియంలో పెంచిన పెన్షన్ల పంపిణీ



సభలో మాట్లాడుతున్న మంత్రి వేణు

కడియం: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్లలో అర్హులైన ప్రతి ఒక్కరికి వివిధ సంక్షేమ పథకాల ద్వారా దాదాపు రూ. రెండున్నర లక్షల కోట్లను పంపిణీ చేశారని తూర్పుగోదావరి జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర బీజీ సంక్షేమం సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం కడియం జిల్లా పరిషత్ హైస్కూలులో ఆదివారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. మంత్రి వేణు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పెన్షన్‌ను రూ.3వేలకు పెంచడం ద్వారా అవ్వాతాతలతో పాటు అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక ప్రయోజనం అందించి సంక్షేమ ఫలం అంటే ఇదేనని సీఎం జగన్ నిరూపించారన్నారు. నాలుగున్నరేళ్లలో ఆసరా, కాపునేస్తం, విద్యాకానుక, జగనన్న చేయూత వంటి పథకాల ద్వారా రూ.2.68 లక్షల కోట్లను పంపిణీ చేస్తే అందులో కేవలం బీసీల సంక్షేమానికి రూ.1.90 లక్షల కోట్లు అందజేశారన్నారు. రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ, ఫామిలీ డాక్టర్, సచివాలయం, వలంటీర్ వ్యవస్థలను ప్రవేశ పెట్టి అంబేడ్కర్ ఆశయాలను నెరవేరుస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా రూ.25 లక్షల విలువైన ఖరీదైన వైద్యాన్ని అందిస్తున్నారన్నారు.

రైతులను, మహిళలను మోసగించిన గత ప్రభుత్వం

గత ప్రభుత్వ కాలంలో రూ.87,650 కోట్ల రైతు రుణమాఫీ చేస్తానని, డ్వాక్రా మహిళలకు వడ్డీ మాఫీ చేస్తానని హామీ ఇచ్చి వారిని దారుణంగా మోసం చేశారన్నారు. 2014కి ముందు 65 ఏళ్లు ఉంటేగానీ పెన్షన్ వచ్చేది కాదని, కానీ జగనన్న ప్రభుత్వం 60 ఏళ్లు నిండితే పెన్షన్ ఇస్తోందన్నారు. గత ప్రభుత్వం ఎప్పుడైనా ఒకటో తేదీని పెన్షన్ అందించడం చూశామా? అని ప్రశ్నించారు. కడియం మండలం పరిధిలో కొత్తగా 183 మందికి వైఎస్సార్ పెన్షన్ కానుక మంజూరు చేశామని, **వాటిని ఈ రోజు అందిస్తున్నామన్నారు. మండలం పరిధిలో మొత్తం 12,325 మందికి వైఎస్సార్ సామాజిక భద్రత పెన్షన్లు అందిస్తున్నామన్నారు. వృద్ధాప్య పెన్షన్‌లు 5,488 మందికి, వికలాంగ పెన్షన్‌లు 1,712 మందికి, వితంతు పెన్షన్ 3,610** మందికి, ఒంటరి మహిళ 279 మందికి, మత్స్యకార పెన్షన్‌లు 74, చర్మకారులకు 40, చేనేత 530, డప్పు కళాకారులకు 49, కల్లుగీత కార్మికులకు 56, అభయహస్తం 220, ట్రాన్స్‌జెండర్ 4, ఇతర పెన్షన్‌లు 80 మందికి అందిస్తున్నామన్నారు. అంతకు ముందు లబ్ధిదారులతో కలిసి మంత్రి వేణు సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల వీర్రాజు, మండల పార్టీ అధ్యక్షుడు, జేగురుపాడు సర్పంచ్ యాదల సతీష్‌చంద్రస్టాలిన్, సాప్ డైరెక్టర్ భీమిరెడ్డి నాగేంద్ర, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ దొంతంశెట్టి చినవీరభద్రయ్య, జేసీఎస్ కన్వీనర్ తాడాల చక్రవర్తి, ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్, సర్పంచ్ మోసిగంటి సత్యవతి, ఎంపీడీవో కె.రత్నకుమారి, తహసీల్దార్ ఎం.సుజాత, ఎంఈవో వి.లజపతిరాయ్ పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మహిళ అరెస్టు

రాజమహేంద్రవరం రూరల్: తొర్రేడు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మచ్చా గెరటమ్మను ఆదివారం అరెస్టు చేసినట్లు ఎస్ఈబీ నార్త్ స్టేషన్ సీఐ పీవీ రమణ తెలిపారు. ఆమె వద్ద నుంచి 180ఎంఎల్ 7మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వచ్చే నెలలో దళిత సింహగర్జన

కడియం: మండలంలోని వేమగిరి గ్రామంలో జాతీయ రహదారిని ఆనుకుని రత్నా ప్లాస్టిక్స్ పక్కనే ఉన్న గ్రౌండ్‌లో వచ్చే నెల 8వ తేదీన దళిత సింహగర్జన ఏర్పాటు చేస్తున్నామని మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ తెలిపారు. ఆ గ్రౌండ్‌ను ఆదివారం ఆయన పరిశీలించారు. అక్కడే విలేకరులతో మాట్లాడుతూ దళితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ద్రోహాన్ని వివరించేందుకే దళిత సింహగర్జన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ దళితులను పట్టించుకోవడం లేదన్నారు. ఈ సింహగర్జనకు 10 లక్షల మందికి పైగా దళితులు హాజరవుతారన్నారు. జీవీ శ్రీరాజ్, మాజీ ఎంపీపీ ధార ఏసురత్నం పాల్గొన్నారు.

ఏపీలో కూడా ఇండియా తరహా కూటమి

కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం



సమావేశంలో మాట్లాడుతున్న జేడీ శీలం

రాజమహేంద్రవరం సిటీ: రాష్ట్రంలో బీజేపీ వ్యతిరేక శక్తులను కలుపుకొని ఇండియా తరహా కూటమి ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం తెలిపారు. దళిత, గిరిజన, వెనుకబడిన, మైనార్టీలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అణచివేత ధోరణి అవలంబిస్తున్నాయంటూ, దీనిపై గళమెత్తేందుకు జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యాన రాజమహేంద్రవరంలో ఆదివారం సామాజిక సమాలోచన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేడీ శీలం మాట్లాడుతూ, బీజేపీ హయాంలో రాజ్యాంగ పరమైన పాలన సాగడం లేదని, అంబేడ్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో టీడీపీ, జనసేన, వైఎస్సార్ సీపీలు బీజేపీతోనే కలసి నడుస్తున్నాయని, ఈ పార్టీల వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జరగలేదని, రాజధాని నిర్మించలేదని, ప్రత్యేక హోదా ఇవ్వలేదని, ఉత్తరాంధ్ర, రాయలసీమ వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వలేదని, స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. బీజేపీ పాలనలో దళిత, మైనార్టీ, బీసీ వర్గాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కర్నాటకలో 5 గ్యారంటీలతో, తెలంగాణలో 6 గ్యారంటీలతో అధికారం చేపట్టామని, ఏపీలో 7 గ్యారంటీలతో విజయం సాధిస్తామని జోస్యం చెప్పారు. షర్మిల కాంగ్రెస్‌లో చేరికపై రాష్ట్ర పార్టీలో ఉత్సాహం నెలకొందన్నారు. పార్టీలో చేరడానికి ఎంతో మంది ముందుకు వస్తున్నారని చెప్పారు. సామాజిక సమాలోచన సమావేశాలు ఈ నెల 11, 12 తేదీల్లో ఉత్తరాంధ్ర జిల్లాల వరకూ జరుగుతాయని తెలిపారు. సంక్రాంతి తర్వాత రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో జరుగుతాయన్నారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు అరిగెల అరుణకుమారి, సిటీ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్‌రావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ సాకే శంకర్, పీసీసీ ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాష్, కొలిమి వినయ్‌కుమార్ మాట్లాడారు. ఈ సమావేశంలో సీపీఐ, ఆమ్ ఆద్మీ పార్టీలతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్ విజేతలు వీరే



చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో విజయం సాధించిన విద్యార్థులు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): స్థానిక శ్రీరామ్‌నగర్‌లోనున్న గౌతమీ ఇంగ్లిషు మీడియం స్కూలులో ఆదివారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పోటీల్లో రాజమహేంద్రవరం శ్రీషిర్డీసాయి విద్యానికేతన్, కాతేరు జెడ్పీ ఉన్నత పాఠశాల విజేతలుగా నిలిచాయని ఆ వేదిక జిల్లా అధ్యక్షుడు ఎం.మల్లికార్జునరావు తెలిపారు. చెకుముకి టెస్ట్ కన్వీనర్ ఎన్.రవిబాబు ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు జనవిజ్ఞాన వేదిక విద్యార్థులకు చెకుముకి సైన్స్ సంబరాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తుందన్నారు. ప్రధాన కార్యదర్శి వై.ఫైడియ్య మాట్లాడారు. అనంతరం జిల్లా స్థాయి చెకుముకి సంబరాల పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు వేదిక గౌరవ అధ్యక్షుడు డాక్టర్ చైతన్య శేఖర్ బహుమతులను అందించారు. ప్రైవేటు పాఠశాల విభాగంలో ప్రథమ, ద్వితీయ బహుమతి శ్రీషిరిడి సాయి విద్యానికేతన్, తృతీయ బహుమతి శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ సాధించాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ప్రథమ బహుమతిని జెడ్పీపీ ఉన్నత పాఠశాల కాతేరు, ద్వితీయ బహుమతిని ఎస్‌పీపీఆర్‌జెడ్పీ ఉన్నత పాఠశాల- పందలపాక, తృతీయ బహుమతిని ఏవీఆర్ జెడ్పీ ఉన్నత పాఠశాల, కడియం సాధించాయన్నారు. వసంతరావు, సీహెచ్. నిశ్చల్, దేవి పాల్గొన్నారు.

మహిళా చైతన్యంతోనే సమాజ అభివృద్ధి

ధనుర్మాస వన సమారాధనలో వక్తలు



ధనుర్మాస వన సమారాధనలో మాట్లాడుతున్న హైకోర్టు న్యాయవాది ప్రసాద్‌బాబు

రాజమహేంద్రవరం సిటీ: మహిళా చైతన్యంతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం నగరంలో జేఎన్‌రోడ్ ప్రభుగారితోటలో రాష్ట్ర మహిళా చాత్తాద శ్రీవైష్ణవ సంఘం ఆధ్వర్యంలో ధనుర్మాస వన సమారాధన జరిగింది. కీర్తి చక్ర పందిళ్ళ పల్లి శ్రీనివాస్ సభావేదికపై జరిగిన సమావేశానికి రాష్ట్ర సంఘ అధ్యక్షురాలు కొమండూరి సత్యశ్రీనివాసకుమారి అధ్యక్షత వహించారు. సంఘ నాయకుడు, ఏపీ హైకోర్టు న్యాయవాది డీఎస్ఎన్‌వీ ప్రసాద్‌బాబు మహిళలంతా తమ పిల్లల్ని విద్యావంతులను చేసి విద్య, ఆర్థిక, రాజకీయ పురోగతి సాధించాలని కోరారు. సంఘస్తులకు రాజ్యాధికారంలో తప్పక వాటా ఉండాలన్నారు. మతమార్పిడిలను అరికట్టడానికి కృషిచేయాలన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఆంధ్రమహాసభ హైదరాబాదులో ఉందని దానికి సంబంధించిన ఆస్తులన్నీ అక్కడే ఉన్నాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అఖిలభారత చాత్తాద శ్రీవైష్ణవ మహిళా అధ్యక్షురాలు లయన్ డాక్టరు టి.విజయలక్ష్మి, డాక్టరు పరాంకుశం కేశవస్వామి, రాష్ట్ర సంఘ అధ్యక్షులు వరయూరి మధుసూదనరావు, జిల్లా ఫైర్ ఆఫీసర్ ముండూరి శ్రీహరి జగన్నాథ్, డాక్టరు రమేష్ కిశోర్, డాక్టరు వేణు మాధవి పాల్గొన్నారు.

సంక్షేమానికి కృషి

శిష్ట కరణాల ఆత్మీయ కలయికలో ఎంపీ భరత్‌రామ్

రాజమహేంద్రవరం సిటీ: శిష్ట కరణాల సంక్షేమానికి, ఉన్నతికి కృషి చేస్తానని ఎంపీ మార్గాని భరత్‌రామ్ భరోసా ఇచ్చారు. ఆదివారం నగరంలోని వై.జంక్షన్ ఆనం రోటరీ హాల్‌లో బిల్డర్ చిన్న ఆధ్వర్యంలో నిర్వహించిన శిష్ట కరణాల ఆత్మీయ కలయికలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఎంపీగా నగరాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించాను అన్నారు. నగర ప్రజల ప్రేమాభిమానాలతో ఎమ్మెల్యేగా మరింత సేవ చేస్తానని నగరాన్ని విశ్వ నగరంగా అభివృద్ధి చేయాలన్నదే నా ప్రధాన సంకల్పమని తెలిపారు. మీ ఇంటి పెద్ద కొడుకుగా కష్ట సుఖాలలో నేనూ భాగస్వామ్యుడిని అవుతానని, మీ అందరి దీవెనలు మద్దతు కావాలని అభ్యర్థించారు. అనంతరం బిల్డర్ చిన్న మాట్లాడుతూ నగరంలో టీడీపీలో క్రియాశీలకంగా ఉన్న శిష్ట కరణ సామాజిక వర్గీయులు పలువురు వైఎస్సార్ సీపీలో చేరారన్నారు. పార్టీలో చేరిన వారికి వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి ఎంపీ భరత్‌రామ్, రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి సాదరంగా ఆహ్వానించారు.

10వ వార్డు నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ శ్రేణులు

వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలో గల ఎంపీ కార్యాలయంలో ఆదివారం టీడీపీ శ్రేణులు పలువురు వైఎస్సార్ సీపీలో ఎంపీ భరత్‌రామ్ సమక్షంలో చేరారు. టీడీపీ నేత ఆదిరెడ్డి అప్పారావు ముఖ్య అనుచరుడు, వీఎల్ పురానికి చెందిన రంగాపు రామకృష్ణ, ఆయన మిత్ర బృందం వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి పార్టీ కండువాలను కప్పి ఎంపీ భరత్‌రామ్ సాదరంగా ఆహ్వానించారు.



పార్టీలో చేరిన వారితో ఎంపీ భరత్. చిత్రంలో రుడా చైర్మన్ రౌతు తదితరులు

వ్యాధులపై పీఎంపీలకు అవగాహన

రాజమహేంద్రవరం రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమికంగా వైద్య సేవలందించే పీఎంపీలు హృదయ సంబంధ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ కొల్లూరు లక్ష్మణ్ అన్నారు. ఆదివారం హుకుంపేటలోని గోదావరి రుచులు ఫంక్షన్ హాల్లో కమ్యూనిటీ పారామెడిక్స్-ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, పీఆర్‌ఓస్ హెల్పింగ్ హ్యాండ్స్ వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం పీఎంపీలకు, పీఆర్‌ఓలకు వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు, ఆత్మీయ కలయిక నిర్వహించారు. పీఆర్‌ఓల రాజమహేంద్రవరం శాఖ అధ్యక్షుడు ఆకుల రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన సదస్సులో కార్డియోలజిస్ట్ డాక్టర్ లక్షణ్ మాట్లాడుతూ గుండె సంబంధిత వ్యాధులను ప్రాథమిక స్థాయిలో గుర్తించగల్గితే చికిత్స అందించడం సులభమని, సీపీఆర్ ఎలా అందించాలో వివరించారు. మరో ముఖ్య అతిథి వ్యాస్కులర్ సర్జన్ అమరేంద్రబాబు మాట్లాడుతూ పీఎంపీలకు ఇలాంటి సీఎంఈ ప్రోగ్రాం ద్వారా వ్యాధులపై అవగాహన పొందడం మంచి పరిణామం అని అన్నారు. ఎముకల వ్యాధి నిపుణులు డాక్టర్ బండి అశోక్‌కుమార్ మాట్లాడుతూ యాక్సిడెంట్‌లు జరిగినప్పుడు అందించాల్సిన ప్రథమ చికిత్స గురించి తెలిపారు. తొలుత నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పీఎంపీ రాష్ట్ర అధ్యక్షుడు తోరాటి ప్రభాకరరావు, జిల్లా అధ్యక్షుడు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పి.దేవానందం, జిల్లా కోశాధికారి పి.చిన్ని, రాజమహేంద్రవరం శాఖ అధ్యక్షుడు రహమాన్ ఖాన్, కార్యదర్శి మట్టా రమేష్, కోశాధికారి యు.ప్రసాద్ బాబు చేతుల మీదుగా కేక్ కట్ చేశారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజమహేంద్రవరం సిటీ: చెట్ల కొమ్మలు తొలగించేందుకు సోమవారం నగరంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నదని ఏపీఈపీడీసీఎల్ ఈఈ నక్కపల్లి శ్యామ్యూల్ ఆదివారం ప్రకటించారు. ఉదయం 6.30 నుంచి 9.30 వరకు కలిగే అంతరాయంతో శ్యామలనగర్, మల్లినగర్, సోమాలమ్మ టెంపుల్ స్ట్రీట్, పోస్టల్ కాలనీ, అఫీషియల్ కాలనీ, చల్లా శంకర్, ఓంకార్ స్ట్రీట్ ప్రాంతాలలో ప్రభావం ఉంటుందన్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కలిగే అంతరాయంతో రామాలయం ఏరియా, మల్లినగర్, కోకభాస్కరమ్మ నగర్, బైబిల్ ప్లేస్ పరిసర ప్రాంతాలలో ప్రభావం ఉంటుందన్నారు.

బూరుగుపూడి జన సంద్రం

- సామాజిక సాధికార యాత్రకు పోటెత్తిన ప్రజలు
- ఉత్తేజం నింపిన నేతల ప్రసంగాలు
- అధికంగా తరలివచ్చిన మహిళలు



సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా. వేదికపై మంత్రులు జోగి రమేష్, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, తానేటి వనిత, మేరుగ నాగార్జున, ఎంపీలు పిల్లి సుభాష్‌చంద్రబోస్, నందిగం సురేష్, రాష్ట్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు అలీ, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ, జక్కంపూడి విజయలక్ష్మి తదితరులు

మధురపూడి: కోరుకొండ మండలం బూరుగుపూడి జంక్షన్ (గేటు)లో ఆదివారం సాయంత్రం నిర్వహించిన వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర సామాజిక చైతన్యాన్ని నింపింది. రాజానగరం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఆ ప్రాంతమంతా జన సంద్రమైంది. మంత్రులు, వైఎస్సార్ సీపీ నాయకుల ప్రసంగాలతో సభికుల్లో నూతనోత్తేజం ఏర్పడింది. నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చేసిన మేలు, అందించిన సంక్షేమ పథకాలను నాయకులు చక్కగా వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన అభివృద్ధి- సంక్షేమ పథకాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఏవిధంగా ఆర్థిక భరోసాగా నిలిచాయో నాయకులు తమ ప్రసంగాల్లో తెలియజేశారు. దీంతో రాష్ట్ర ఆర్థిక పురోగతికి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను జనం అర్థం చేసుకున్నారు. దీంతో జై జగన్, జైజై జగన్ నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. ఉత్తేజితమైన ఉపన్యాసాలతోపాటు మరోసారి వైఎస్సార్ సీపీకే పట్టం గట్టాలని నాయకులు అన్నప్పుడు సభికులు చప్పట్లతో తమ ఉత్సాహాన్ని చాటారు. దోసకాయలపల్లి నుంచి బూరుగుపూడి జంక్షన్ వరకూ జరిగిన యాత్రకు, జంక్షన్‌లో నిర్వహించిన బహిరంగ సభకు జనం తండోపతండాలుగా తరలివచ్చారు. రాజానగరం నియోజకవర్గంలోని కోరుకొండ, రాజానగరం, సీతానగరం మండలాలకు చెందిన మహిళలు అధిక సంఖ్యలో రావడం విశేషం.

బైక్ ర్యాలీల సందడి

ప్రతి గ్రామం నుంచి యువత మోటార్ సైకిళ్లతో ర్యాలీగా సామాజిక సాధికార యాత్రకు చేరుకున్నారు. మోటార్ సైకిళ్లకు వైఎస్సార్ సీపీ జెండాలను అమర్చి జై జగన్, జై జక్కంపూడి అంటూ నినాదాలు చేసుకుంటూ సభా ప్రాంగణానికి చేరుకున్నారు. దీంతో గ్రామాల్లో సందడి నెలకొంది. క్రమశిక్షణతో ర్యాలీగా వచ్చి, సభానంతరం తిరిగి వెళ్లడం విశేషం. ఈ సభకు లభించిన ప్రజాస్పందనతో రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా విజయాన్ని సాధిస్తారనే ధీమా పార్టీ శ్రేణులకు ఏర్పడింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపడి విజయలక్ష్మి, యువజన విభాగం రీజనల్ కో-ఆర్డినేటర్ జక్కంపూడి గణేష్, జెడ్పీటీసీ సభ్యుడు కర్రి నాగేశ్వరరావు, సీతానగరం ఎంపీపీ గుర్రాల జోత్స్న, ఏఎంసీ చైర్‌పర్సన్ నక్కా రాంబాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్లు అడపా కనకరాజు, గణేశుల పోసయ్య, రాజానగరం మండల కన్వీనర్ దూలం పెద్ద, సీతానగరం మండల కన్వీనర్లు గంటా శ్రీనివాసరావు, కరుటూరి హరిబాబు, వ్యవసాయ సలహామండలి మండల జిల్లా కమిటీ సభ్యుడు కంటే వినయ్‌తేజ, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు కొల్లం రాజా రమాదేవి, నాయకులు క్రొవ్విడి సత్రాజు, పెదపాటి డాక్టర్ బాబు, తాడి హరిశ్చంద్రప్రసాద్ రెడ్డి, గొల్లపల్లి ప్రవీణ్, ఇండిగమిల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సభలో ప్రసంగిస్తున్న జక్కంపూడి విజయలక్ష్మి



ప్రసంగిస్తున్న వైఎస్సార్ సీపీ యువజన విభాగం ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ జక్కంపూడి గణేష్



బహిరంగ సభలో గజమాలతో మంత్రులను సత్కరిస్తున్న పార్టీ శ్రేణులు



జ్యోతిరావ్ పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు